www.sakshieducation.com

This Question Paper contains 4 Printed Pages.

**New Pattern**

# 21T(A)

# SOCIAL STUDIES, Paper - I

*(Telugu version)*

**Parts A and B**

***Time : 2 hours 45 min.]*** ***[Maximum Marks : 40***

సూచనలు :

1. ప్రశ్నాపత్రం చదువుకోవడానికి **15** నిముషాలు, జవాబులు వ్రాయడానికి **2.30** గం.లు కేటాయించబడింది.
2. **పార్టు–A** ప్రశ్నాపత్రాన్ని జవాబు పత్రంలో వ్రాయాలి.
3. **పార్టు–A** ప్రశ్నాపత్రాన్ని విద్యార్థులు తమ వెంట తీసుకువెళ్ళవచ్చు.
4. **Map** మరియు **పార్టు–B** (బిట్ పేపర్) లను జవాబు పత్రానికి జతచేసి ఇన్విజిలేటర్‌కు ఇవ్వాలి.

---

## Part - A

***Time : 2 Hours*** ***Marks : 30***

### SECTION - I

**సూచనలు :**

(*i*) క్రింది నాలుగు ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాలలో సమాధానాలు వ్రాయండి.

(*ii*) ప్రతి ప్రశ్నకు 1 మార్కు. *4×1=4*

1. ఢిల్లీ, చెన్నై నగరాల శీతోష్ణ పరిస్థితులను పోల్చండి.

2. భారతదేశంలో అన్నిచోట్ల అటవీ విస్తీర్ణం తగ్గిపోతున్నది. అటవీ నిర్మూలనను నిరోధించడానికి రెండు పరిష్కారాలను తెలియజేయండి.

3. 2011 జనాభా గణన ప్రకారం దేశ జనాభా సుమారు 121 కోట్లకు చేరింది. దానికి గల రెండు కారణాలను తెల్పండి.

4. ఆహార ధాన్యాల అధికోత్పత్తికి హరిత విప్లవం ఏ విధంగా దోహదం చేసింది?



www.sakshieducation.com

www.sakshieducation.com



## SECTION - II

సూచనలు : *(i)* క్రింది ఐదు ప్రశ్నలకు 4 లేదా 5 వాక్యములలో సమాధానాలు వ్రాయండి.

*(ii)* ప్రతి ప్రశ్నకు **2** మార్కులు. *5×2=10*

**5.** సంఘటిత రంగంలో పనిచేసే కార్మికులకు గల సౌకర్యాలేవి?

**6.** క్రింది సమాచారం ఆధారంగా ఒక పట్టికను తయారు చేయండి.

"ప్రతీ 1000 మంది పురుషులకు గాను ఉన్న స్త్రీల సంఖ్యను లింగ నిష్పత్తి అంటారు. ప్రతీ 1000 మంది పురుషులకు గల స్త్రీల సంఖ్య 1951లో 946 గాను, 1991లో 929 గాను, 2001లో 933 మరియు 2011లో 940 గాను ఉన్నది."

**7.** క్రింది పట్టికను పరిశీలించి, దిగువ యివ్వబడిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

| రైతుల రకాలు | సాగుభూమి విస్తీర్ణం | రైతుల శాతం | సాగుభూమి శాతం |
|---|---|---|---|
| చిన్న రైతులు | 2 హెక్టార్ల కంటే తక్కువ | 87% | 48% |
| మధ్య తరగతి మరియు పెద్ద రైతులు | 2 హెక్టార్ల కంటే ఎక్కువ | 13% | 52% |

*(a)* చిన్న రైతులు అంటే ఎవరు?

*(b)* భారతదేశంలో సాగుభూమి పంపిణీలో అసమానతలు ఉన్నాయని నీవు అంగీకరిస్తావా? వివరించుము.


**8.** భారత సుప్రీం కోర్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఉద్దేశించి అన్ని పాఠశాలల్లోను మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టాలని ఆదేశించింది. మధ్యాహ్న భోజన పథకం సక్రమ నిర్వహణ మీద ఒక కరపత్రాన్ని తయారు చేయండి.



www.sakshieducation.com

www.sakshieducation.com

**9.** క్రింది పటాన్ని పరిశీలించి, దిగువ యివ్వబడిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




(*a*) గంగా నదిని బంగ్లాదేశ్‌లో ఏమని పిలుస్తారు?

(*b*) కోల్‌కతా ఏ నది ఒడ్డున కలదు?

## SECTION - III

**సూచనలు :** (*i*) క్రింది **నాలుగు** ప్రశ్నలకు 8 లేదా 10 వాక్యాలలో సమాధానాలు వ్రాయండి.

(*ii*) ఈ ప్రశ్నలకు అంతర్గత అవకాశం కలదు.

(*iii*) ప్రతి ప్రశ్నకు **4** మార్కులు. *4×4=16*

**10. (A)** హిమాలయాలు ప్రస్తుతమున్న స్థానంలో ఉండకపోతే భారతదేశం యొక్క వ్యవసాయ రంగం ఏ విధంగా ఉండేది?

**(లేదా)**

**(B)** ప్రజల కొనుగోలు శక్తిని వలసలు ఏ విధంగా ప్రభావితం చేస్తాయి?

**11. (A)** "అభివృద్ధి చెందిన దేశాలలో గత 50 సం॥లుగా జరుగుతున్న పరిణామాలలో అభివృద్ధి పారిశ్రామిక రంగం నుండి సేవా రంగానికి మారడం ఒకటి. మొత్తం ఉత్పత్తిలో సేవారంగం వాటా పెరగడంతో దాని ప్రాముఖ్యత పెరిగింది. పనిచేసే వాళ్ళలో ఎక్కువ మంది సేవారంగంలో ఉపాధి పొందుతున్నారు. ఉత్పాదక కార్యకలాపాలలో అధిక భాగం ఇప్పుడు వస్తువుల ఉత్పత్తి కాకుండా సేవలు అందించడంలో ఉన్నాయి. అన్ని అభివృద్ధి చెందిన దేశాలలో ఇదే తీరు కనపడుతుంది."

**ప్రశ్న:** భారతదేశంలో కూడా ఇలాగే జరుగుతోందా? లేక భిన్నంగా ఉందా? మీ అభిప్రాయాన్ని వివరించండి.


www.sakshieducation.com

www.sakshieducation.com



**(లేదా)**

**(B)** ప్రస్తుతం భూగర్భ జలాలే ప్రజలకు ప్రధానమైన నీటి వనరుగా ఉన్నాయి. ఈ నీటిని అధికంగా తోడేస్తే దానితో సంబంధం ఉన్న ఇతర ప్రాంతాలు కూడా ప్రభావితం అవుతాయి. భవిష్యత్తు తరాలకు అందాల్సిన నీటి నిల్వలను కూడా ఇది ప్రభావితం చేస్తుంది. కాబట్టి భూమి యజమానులకు తమకు ఇష్టమొచ్చినంత నీటిని తోడుకునే హక్కును ఇవ్వలేం. దీనిపై కొన్ని పరిమితులుండాలి.

**ప్రశ్న :** దీనిని నీవు అంగీకరిస్తావా? నీ అభిప్రాయాన్ని తెలుపుము.

**12. (A)** మీ నివాస ప్రాంతంలో గత 20 సం॥ల నుండి జరిగిన మార్పులను తెలిపి, వాటికి గల కారణాలను వివరించండి.

**(లేదా)**

**(B)** ప్రత్యేక ఆర్థిక మండళ్ళకు నీవు మద్ధతిస్తావా? వ్యతిరేకిస్తావా? ఎందువలన?

**13. (A)** మీకిచ్చిన భారతదేశ పటంలో క్రింది వాటిని గుర్తించుము.

1. కర్కాట రేఖ
2. రకరకాల వృక్ష జీవ జాతులకు ప్రఖ్యాతి గాంచిన భారతదేశ దీవులు
3. శ్రీలంక, భారతదేశాలను వేరు చేయు జలసంధి
4. భారతదేశ రాజధాని

**(లేదా)**

**(B)** దిగువ పేరాలో క్రింద గీత గీయబడిన ప్రదేశాలను భారతదేశ పటంలో గుర్తించుము.

"భారతదేశం నదులకు, హిమానీనదాలకు, వినోద పర్యటనకు ప్రఖ్యాతి గాంచినది. సర్మదా నది భారతదేశాన్ని ఉత్తర, దక్షిణ దేశాలుగా విభజిస్తున్నది. హిమాలయాలలో సిమ్లా, ముస్సోరి లాంటి వేసవి విడుదులున్నాయి. ద్వీపకల్ప పీఠభూమికి తూర్పు కనుమలు, పశ్చిమ కనుమలు, తూర్పు, పశ్చిమ సరిహద్దులుగా ఉన్నాయి. భారతదేశంలో గల ఒకే ఒక ఎడారి, థార్.



www.sakshieducation.com

www.sakshieducation.com

This Question Paper contains 4 Printed Pages.

**New Pattern**

# 21T(B)

# SOCIAL STUDIES, Paper - I

*(Telugu version)*

**Parts A and B**

**Time : 2 Hours 45 min.]** **[Maximum Marks : 40**

**గమనిక:** ఈ క్రింది ప్రశ్నలకు సమాధానములను ఎదురుగా గల ఖాళీలలో వ్రాసి **Part-B** ప్రశ్నపత్రాన్ని **Part-A** జవాబు పత్రానికి జత చేయుము.

## Part - B

***Time : 30 minutes*** ***Marks : 10*** **సూచనలు :**

1. సరియైన జవాబును ఎన్నుకొని వాటికెదురుగా ఉన్న అక్షరాన్ని A, B, C మరియు D లలో ఒక దానిని, CAPITAL LETTERS ద్వారా గుర్తించుము.
2. ప్రతీ ప్రశ్నకు ½ మార్కు కేటాయించడమైనది.
3. కొట్టివేతలు, దిద్దడం వంటివి పరిగణనలోకి తీసుకోబడవు.
4. **అన్ని** ప్రశ్నలకు సమాధానము ఇవ్వవలెను.

### SECTION - IV

సూచనలు : *(i)* అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

*(ii)* ప్రతి ప్రశ్నకు ½ మార్కు. *20×½=10*

14. క్రింది వాక్యాలలో సరియైనది కానిది. [ ]

(A) భారతదేశం 30° రేఖాంశాల పొడవున విస్తరించి యున్నది.

(B) హిమాద్రి శ్రేణి సరాసరి ఎత్తు 6,100 మీటర్లు.

(C) పాక్ జలసంధి పాకిస్తాన్, భారతదేశాలను విడదీస్తున్నది.

(D) పశ్చిమ తీరంలో ఎటువంటి సరస్సులు లేవు.

15. ఒక దేశం యొక్క అక్షరాస్యతను లెక్కించడానికి ఈ వయస్కులు పరిగణనలోకి తీసుకోబడరు. [ ]

(A) 7 సం॥లు – ఆ పైన (B) 9 సం॥లు – ఆపైన

(C) 0-6 సం॥లు (D) 14 సం॥లు – ఆపైన



www.sakshieducation.com

**Note :** ఇవ్వబడిన పట్టికను పరిశీలించి **16, 17** ప్రశ్నలకు జవాబులు రాయండి.

| ప్రాంతం | హర్యానా | పంజాబ్ | ఆంధ్రప్రదేశ్ | కేరళ |
|---|---|---|---|---|
| లింగ నిష్పత్తి | 870 | 880 | 970 | 1040 |

**16.** ఎక్కువ లింగ వివక్షత గల రాష్ట్రం [ ]

(A) హర్యానా (B) పంజాబ్

(C) ఆంధ్రప్రదేశ్ (D) కేరళ

**17.** లింగ నిష్పత్తిలోని అసమానతలను తగ్గించడానికి దోహదపడే ప్రధానాంశం [ ]

(A) విద్య (B) బాల్య వివాహం

(C) శిశుమరణాలు (D) మూఢనమ్మకాలు

**Note :** క్రింది మానవాభివృద్ధి నివేదిక – 2013ను పరిశీలించి **18, 19** ప్రశ్నలకు సమాధానాలు గుర్తించుము.

| దేశం | తలసరి ఆదాయం (డాలర్లలో) | ఆయుఃప్రమాణం (సం॥లు) | సగటున బడిలో గడిపిన సం॥లు | పాఠశాల విద్యలో ఉండే సం॥లు |
|---|---|---|---|---|
| భారతదేశం | 3285 | 65.8 | 4.4 | 10.7 |
| పాకిస్తాన్ | 2566 | 65.7 | 4.9 | 7.3 |
| శ్రీలంక | 5170 | 75.1 | 9.3 | 12.7 |
| నేపాల్ | 1137 | 69.1 | 3.2 | 8.9 |

**18.** మానవాభివృద్ధి నివేదిక – 2013 ప్రకారం ఈ దేశం మంచి స్థితిలో ఉంది. [ ]

(A) భారతదేశం (B) పాకిస్తాన్

(C) శ్రీలంక (D) నేపాల్

**19.** ఆయుఃప్రమాణం విషయంలో భారతదేశం కంటే మంచి స్థితిలో నున్న దేశాలు. [ ]

(A) పాకిస్తాన్, శ్రీలంక (B) నేపాల్, శ్రీలంక

(C) శ్రీలంక, పాకిస్తాన్ (D) పాకిస్తాన్, నేపాల్



www.sakshieducation.com

20. స్థూల దేశీయోత్పత్తి అనగా ఒక సం॥రంలో ఉత్పత్తి చేయబడిన ......... [ ]
   (A) అన్ని వస్తువుల, సేవల విలువ
   (B) అన్ని అంత్య వస్తువుల, సేవల విలువ
   (C) అన్ని మధ్యంతర వస్తువుల, సేవల విలువ
   (D) అన్ని మధత్యంర, అంత్య వస్తువుల సేవల విలువ

21. ఋతుపవనారంభం ఇక్కడ జరుగుతుంది. [ ]
   (A) గోవా (B) చెన్నై
   (C) కేరళ (D) కర్ణాటక

22. భారతదేశ శీతోష్ణస్థితి విషయంలో క్రింది వానిలో సరియైనది. [ ]
   *(i)* కర్కట రేఖ భారతదేశం మధ్య గుండా పోతుంది.
   *(ii)* దక్షిణ భారతదేశం ఉష్ణ మండలంలో కలదు.
   *(iii)* ఉత్తర భారతదేశం ధ్రువ మండలంలో కలదు.
   (A) *(i)* మాత్రమే (B) *(i)* మరియు *(ii)*
   (C) *(iii)* మాత్రమే (D) *(i), (ii)* మరియు *(iii)*

23. ఆంధ్రప్రదేశ్‌లో తుంగభద్రా రిజర్వాయర్ తన నీటి నిల్వ సామర్థ్యాన్ని కోల్పోవటానికి గల కారణం. [ ]
   (A) సరిపడినంత వర్షపాతం లేకపోవడం
   (B) రిజర్వాయర్ నిర్వహణ సక్రమంగా ఉండటం
   (C) పూడిక చేరడం
   (D) పైవేవీ కాదు

24. భారతదేశంలో జనాభా గణన .......... సం॥లకు ఒకసారి జరుగును. [ ]
   (A) 10 సం॥లు (B) 8 సం॥లు
   (C) 5 సం॥లు (D) 9 సం॥లు

25. క్రింది వానిలో సరియైన జత ఏది? [ ]
   (A) మహానగరం - 10 మిలియన్‌ల జనాభా కంటే ఎక్కువ
   (B) మెట్రోపాలిటన్ నగరం - 5 లక్షల నుండి 1 మిలియన్ జనాభా
   (C) క్లాస్–I నగరం - 2 లక్షల నుండి 5 లక్షల జనాభా
   (D) పట్టణం - 1 లక్ష నుండి 2 లక్షల జనాభా

26. క్రింది వాటిలో అత్యధిక జనసాంద్రత గల రాష్ట్రం [ ]
   (A) ప. బెంగాల్ (B) అరుణాచల్ ప్రదేశ్
   (C) తమిళనాడు (D) మహారాష్ట్ర



www.sakshieducation.com

27. ఖనిజ వనరులు మరియు అనుకూల పరిస్థితి అనేవి ఈ రకమైన పెట్టుబడి క్రిందకు వస్తాయి. [ ]

(A) సహజ పెట్టుబడి (B) సింథటిక్ పెట్టుబడి

(C) ప్రైవేట్ పెట్టుబడి (D) పబ్లిక్ పెట్టుబడి

28. W.T.O. అనగా [ ]

(A) వరల్డ్ టూరిజమ్ ఆర్గనైజేషన్ (B) వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్

(C) వరల్డ్ టీచర్ ఆర్గనైజేషన్ (D) వరల్డ్ టుబాకో ఆర్గనైజేషన్

29. స్థిర లేదా భౌతిక పెట్టుబడికి ఉదాహరణ [ ]

(A) వేతనాలపై ఖర్చు (B) ముడి సరుకులపై చేసే ఖర్చు

(C) యంత్రాలపై చేసే ఖర్చు (D) మార్కెటింగ్‌పై చేసే ఖర్చు

30. జాతీయ ఆహార భద్రతా చట్టం - 2013 తో సంబంధం లేని పథకం [ ]

(A) మధ్యాహ్న భోజన పథకం

(B) సమగ్ర శిశు అభివృద్ధి పథకం (ICDS)

(C) ప్రజా పంపిణీ వ్యవస్థ (PDS)

(D) స్వయం సహాయక సంఘాలు

31. 'జీవించే హక్కు' ను తెలియజేసే రాజ్యాంగ ప్రకరణం [ ]

(A) 15వ ప్రకరణం (B) 16వ ప్రకరణం

(C) 17వ ప్రకరణం (D) 21వ ప్రకరణం

32. రసాయన ఎరువుల వినియోగాన్ని నిషేధించిన మొదటి రాష్ట్రం [ ]

(A) త్రిపుర (B) సిక్కిం

(C) తెలంగాణ (D) నాగాలాండ్

33. 'చిప్కో' పదానికి అర్థం [ ]

(A) నరికి వేయడం (B) హత్తుకోవడం

(C) రక్షించడం (D) కాపాడడం



www.sakshieducation.com